విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నిరంకుశ బీజేపీని ఓడించాలి

● రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి, మార్చి 25 : దేశంలో నిరంకుశ మోదీ పాలన అంతమొందించేందుకు బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మట్టపల్లిలో సుమారు 3 వేల మందితో ఈ నెల 30న జరిగే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశ ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేశంలో పదేండ్ల కాలంలో ప్రధాని మోదీ పేదలకు ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రైతులను సంపన్నులుగా చేస్తామని చెప్పి 2016 నుంచి 22 వరకు మాయమాటలు చెబుతూ రైతులను మోసం చేసినట్లు తెలిపారు. మోదీ పాలనలో పార్లమెంట్ వ్యవస్థ ధ్వంసమైందని పార్లమెంట్ గడిచిన సమావేశంలో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన చరిత్ర మోదీదన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి దర్శించుకుని పూజలు చేశారు. దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. సమావేశంలో హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గెల్లి అర్చన రవి, కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, భూక్య మంజూనాయక్, ఎండీ నిజాముద్దీన్, తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు.

తిరుపతమ్మకు బోనాల సమర్పణ

మోతె : లక్ష్మీ తిరుపతమ్మకు బోనాలు సమర్పిస్తున్న మహిళలు

మేళ్లచెర్వు, మార్చి 25 : మండల కేంద్రంతో పాటు వేపలమాధవరం, కప్పలకుంటతండాలో ఆదివారం రాత్రి లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్య స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని తంతును నిర్వహించారు. విద్యుత్ ప్రభలపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. వేడుకలో భాగంగా సోమవారం లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాచారం గ్రామంలో..

నేరేడుచర్ల : మండలంలోని దాచారం గ్రామంలో సోమవారం గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవార్ల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి, కిశోర్ శర్మ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, నూతన వస్త్రాలంకరణ, శాంతి కల్యాణం, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగాలను చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పుర వీధుల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిపై ఊరేగించారు.

మోతె : మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి వార్లకు మహిళలు సోమవారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పుర వీధుల్లో స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఊరేగించారు.

మేళ్లచెర్వు : మేళ్లచెర్వులో లక్ష్మీతిరుతమ్మకు బోనాలతో వెళ్తున్న మహిళలు

సిబ్బందికి సూచనలిస్తున్న కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి

సరిహద్దుల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

● కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి

మేళ్లచెర్వు, మార్చి 25 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆంధ్రా సరిహద్దు భూదాడ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ మార్గంలో వచ్చే వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట మేళ్లచెర్వు ఎస్ఐ పరమేశ్, కోదాడ రూరల్ ఎస్ఐ అనీల్‌రెడ్డి ఉన్నారు.

ఫణిగిరి సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం

ఫణిగిరి కల్యాణ మహోత్సవంలో సీతారామచంద్రస్వామి

నాగారం, మార్చి 25 : మండలంలోని ఫణిగిరి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి డప్పు వాయిద్యాలతో గరుడ ముద్ద, శివ దనుర్భంగం, సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి పలువురు పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, వైస్ చైర్మన్ కల్లెట్లపల్లి సోమయ్య, యాదగిరి, భిక్షం, నాగమణి, శంకరయ్య, రవీందర్ ఆచార్యులు, మాధవాచార్యులు, కూరేశం సంతోశ్‌కుమార్, సాయిదత్తు పాల్గొన్నారు.

బొడ్రాయిబాజార్ : హోలీ ఆడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ దంపతులు

సూర్యాపేట టౌన్ : బైక్ మెకానిక్స్‌తో కలిసి హోలీ ఆడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

హోలీ సంబురాలు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హోలీ సంబురాలను సోమవారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు, యువతీయువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా రంగుల కేళీలో పాల్గొన్నారు. ఉదయాన్నే లేచి సిద్ధం చేసుకున్న రంగులను చేతబట్టుకుని స్నేహితులు, బంధువుల ఇండ్లకు వెళ్లి ఆనందాల రంగులను పులుముకున్నారు. చిన్నారులు రంగు నీళ్లు, యువత రంగులతో పాటు కోడిగుడ్లు, టమోటాల కొంటుకుంటూ వేడుక చేసుకున్నారు.

మఠంపల్లి : హోలీ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

సూర్యాపేట : వసతి గృహ విద్యార్థులతో హోలీ అడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట : హోలీ వేడుకలో పాల్గొన్న టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట : విద్యానగర్‌లో చిన్నారులు, యువతుల సందడి

నేరేడుచర్లలో హోలీ వేడుకల్లో స్థానికులు

చిలుకూరు : చిలుకూరులో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

నూతనకల్ : మండల కేంద్రంలో హోలీ వేడుకలో చిన్నారులు, యువకులు

తిరుమలగిరి : మండల కేంద్రంలో హోలీ వేడుకలో పాల్గొన్న యువకులు

నాగారం : నాగారంలో హోలీ ఆడిన యువకులు

ఆత్మకూర్.ఎస్ : పాతర్లపహాడ్ ఎక్స్‌రోడ్ వద్ద హోలీ వేడుకలో యువకులు

మోతె : హోలీ వేడుకలో యువత

కోదాడ రూరల్ : భవానీనగర్‌లో

తుంగతుర్తి : హోలీ వేడుకల్లో చిన్నారులు, యువత

అర్వపల్లి : అర్వపల్లిలో చిన్నారుల హోలీ సంబురం

పాలకవీడు : జాన్‌పహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హోలీ సందడి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో హోలీ వేడుకను జరుపుకుంటున్న స్థానికులు

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

● గో సేవా మెంబర్ మదన్‌గుప్తా

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మదన్‌గుప్తా

గరిడేపల్లి, మార్చి 25 : సేంద్రియ వ్యవసాయ విధానాలపై రైతులు, యువత దృష్టి సారించాలని తెలంగాణ గో సేవా విభాగం మెంబర్ పి.మదన్‌గుప్తా అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కేవీకేలో వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ సమితి, వ్యవసాయ శాఖ ఆర్థిక సహకారంతో సేంద్రియ వ్యవసాయంపై జరుగుతున్న ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదో రోజైన సోమవారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలు ఆచరిస్తూ ఆదాయం రెట్టింపు చేసే పంటలను సాగు చేయాలన్నారు. భూ ఆరోగ్య పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయ విధానాలను ఆచరించాలన్నారు. వ్యవసాయంలో వాడే వివిధ రకాల ద్రావణాలు, కషాయాల తయారీ, వాటిని వాడే విధానాలను వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు, యువత పాల్గొన్నారు.

31 లోగా ఈ శ్రమ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలి

● ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య

నూతనకల్, మార్చి 25 : అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరూ ఈ నెల 31 లోగా ఈ శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు చనిపోయినా, అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్‌గ్రేషియా అందిస్తుందని తెలిపారు. అవకాశాన్ని అసంఘిటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో మధు, అశోక్, లింగమల్లు, వీరన్న, నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలి

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, మార్చి 25 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ వసతి గృహాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, మరుగుదొడ్లు, స్నానపు గదుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉన్నట్లు చెప్పారు. జూన్ 12న ప్రారంభం కాబోతున్న విద్యా సంవత్సరం నాటికైన బీసీ వసతి గృహాలను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు.

పారేపల్లి శేఖర్‌కు సీపీఐ నాయకుల పరామర్శ

నేరేడుచర్ల, మార్చి 25 : సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సూర్యాపేట అమ్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆస్పత్రికి వెళ్లి శేఖర్‌రావును పరామర్శించారు. పరామర్శించిన వారిలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంతప్రకాశ్, పల్లె వెంకట్‌రెడ్డి, సైదులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, నాయకులు తిరుపతయ్య, సైదులు, యేసు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుజూర్‌నగర్, మార్చి 25 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన చింతకాయల వెంకన్న (55) సోమవారం ఉదయం పాత బస్టాండ్ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్లుతుండగా క్రేన్ అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టడంతో వెంకన్న తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలిస్తుండగా మృతిచెందాడు. వెంకన్న బామ్మర్ది రాంగోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.